సాక్షి
పార్వతీపురం మన్యం
బుధవారం । 16 । ఆగస్టు । 2023



రామనారాయణంలో ప్రత్యేక పూజలు

విజయనగరం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రామనారాయణంలోని దేవతామూర్తులను కాషాయం, తెలుపు, ఆకు పచ్చ రంగుల వస్త్రాలతో అలంకరించారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం టౌన్: మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో మంగళవారం 'నా మట్టి – నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



మువ్వన్నెల ముచ్చట

చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఆవిష్కరించిన 23 మీటర్ల జాతీయ జెండా చూపరులను ఆకర్షిస్తోంది. మెయిన్ రోడ్ నుంచి వెళ్లేవారంతా జెండాకు వందనం చేస్తున్నారు.

న్యూస్‌రీల్

ఎర్రకోట స్వాతంత్య్ర వేడుకల్లో గిరి మహిళలు



ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న గౌతమి, లలిత కుమారి

సీతంపేట: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆదివాసీ మహిళా రైతు ఉత్పత్తిదార్ల కంపెనీ సీఈఓ ఆరిక గౌతమి, చైర్మన్ సవర లలితకుమారి పాల్గొన్నారు. అక్కడ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌తో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడారు. గిరిజన రైతులు సేకరిస్తున్న అటవీఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం, వస్తువిలువ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను తెలియజేశారు. చక్కని అవకాశం కల్పించిన నాబార్డుకు, ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసి రావుకు మహిళా ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తగ్గిన అల్లం ధర



మార్కెట్లో తక్కువ ధరకే కొనుగోలు చేసిన అల్లం

కురుపాం: స్థానిక మార్కెట్లో అల్లం ధర ఒక్కసారిగా పడిపోయింది. గత రెండు వారాల కిందట కేజీ దేశవాళి అల్లం ధర రూ.130 వరకు పలకగా మంగళవారం కేజీ అల్లం ధర రూ.70కు పడిపోయింది. ఒక్కసారిగా కిలోకు రూ.60 తగ్గిపోవడంతో గిరిజన రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాలు కురవడంతో అల్లంలో నాణ్యత తగ్గే అవకాశం ఉండడంతో డిమాండ్ తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శేషశైలజ

దత్తిరాజేరు: గిరిజన యూనివర్సిటీకి కె.కొత్తవలస జాతీయ రహదారి నుంచి 120 అడుగులు అప్రోచ్ రోడ్డును రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్మిస్తామని బొబ్బిలి ఆర్డీఓ శేషశైలజ తెలిపారు. ఎస్.భూర్జవలస పంచాయతీ కార్యాలయం వద్ద రోడ్డు నిర్మాణానికి ఇరు వైపులా భూములు ఉన్న రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. గతంలో సేకరించిన స్థలంలో గెడ్డలు ఉన్నందున అక్కడ నిర్మాణం చేపట్టరాదని ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రోడ్డు మ్యాప్‌ను మార్చినట్టు తెలిపారు. కొత్తగా కొంత భూములు కావాల్సి ఉన్నందున రైతులు సహకరించాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరం



ఏరియా ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న ఎస్సై నీలకంఠం

పాలకొండ రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాలకొండ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ నాగభూషణరావు నేతృత్వంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక యువతతో పాటు సీతంపేట ఎస్సై నీలకంఠం రక్తదానం చేశారు. మొత్తం 50 యూనిట్ల రక్తం సేకరించినట్టు ఆస్పత్రివైద్యులు తెలిపారు. వైద్యులు డాక్టర్ రవీంద్రకుమార్, శివప్రకాష్, నర్సింగ్ సూపరింటెండెంట్ సోఫియా తదితరులు రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించారు.

వెయిట్‌లిఫ్టర్స్‌పై అభినందనల జల్లు

విజయనగరం ఫోర్ట్: ఏసియన్, కామన్వెల్త్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలునాయుడు అభినందించారు. క్రీడాకారులు పల్లవి, బి.హారిక, సీహెచ్ శ్రీలక్ష్మి, ఎస్.గురునాయుడుకు జ్ఞాపికలు అందజేశారు

ప్రతి అడుగు ప్రగతివైపు

- మన్యం సిగలో మువ్వన్నెల రెపరెపలు
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనను వివరించిన హోం శాఖ మంత్రి తానేటి వనిత
- ప్రగతి పథంలో పార్వతీపురం మన్యం జిల్లా
- ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్ ప్రదర్శన
- అలరించిన చిన్నారుల నృత్యాలు
- పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అధికారులు
- విధుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేత



పరేడ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

పార్వతీపురంటౌన్/పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో పంద్రాగస్టు వేడుకలు మంగళవారం వైభవంగా సాగింది. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి తానేటివనిత ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్య్ర సముపార్జనలో అమరులైన జాతీయనాయకులకు నివాళులర్పించారు. 76 వసంతాలు పూర్తి చేసుకొని 77వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఆజాదీకా అమృత్ మహోత్సవ్, హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ మరోసారి ప్రజలంతా దేశభక్తి చాటడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలన, పార్వతీపురం మన్యం జిల్లా సాధించిన ప్రగతిని వివరించారు.

- జిల్లాలో గత నెల 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 1,27,530 సేవలకు దరఖాస్తులు అందాయి. అర్హత కలిగిన 1,23,329 మందికి ధ్రువీకరణ పత్రాలు, ఉచితంగా అందజేశాం.
- జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగుతోంది. సమస్యలను తెలియజేసేందుకు ప్రభుత్వం టోల్‌ఫ్రీ నంబర్ 1902ను అందుబాటులోకి తెచ్చింది.
- రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 28వ తేదీన 'అమ్మఒడి' నిధులను కురుపాం వేదికగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమచేశారు. ఆ సమయంలో అందిన వినతుల మేరకు 18 మంది అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.14 లక్షల తక్షణసాయం అందజేశారు. చదువుకు ఏ ఒక్కరూ దూరం కాకూడదన్నదే 'అమ్మఒడి' ప్రధాన ఉద్దేశం.

పోలీస్ గౌరవ వందనం

పరేడ్ కమాండర్, డీఎస్పీ బిలివాడ నాగేశ్వరరావు నేతృత్వంలో బ్యాండ్ కమాండర్ యం.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో 53 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది హోంమినిస్టర్, అధికారులకు గౌరవ వందనం సమర్పించారు.

పదోతరగతి ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 87.47 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణం. నాడు–నేడు కార్యక్రమం కింద మొదటి దశలో 486 పనులు రూ.111 కోట్లతో పూర్తి చేశాం. రెండవ దశలో 535 పనులకు రూ.144 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.

- జిల్లాలో 4 మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులు రూ.154 కోట్ల వ్యయంతో సాగుతున్నాయి. తాగునీటిని ప్రతి ఇంటికీ సరఫరా చేయాలని నిర్ణయించాం. జల్ జీవన్ మిషన్ కింద 2024 సంవత్సరం నాటికి నీటి సరఫరా చేయడంలో భాగంగా 2,859 పనులు చేపట్టి ఇప్పటి వరకు 1,36,246 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటుచేశాం. దీనికోసం రూ.22.79 కోట్లు ఖర్చు చేశాం.
- జిల్లాలోని 2,79,158 మంది కార్డుదారులకు 196 మొబైల్ వాహనాల ద్వారా ప్రతినెల 5,273 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం, 168 మెట్రిక్ టన్నుల పంచదార, 279 మెట్రిక్ టన్నుల కంది పప్పు నేరుగా ఇంటివద్దనే సరఫరా చేస్తున్నాం.
- జిల్లాలోని 311 గ్రామ, వార్డు సచివాలయాల భవనాలు, 302 రైతు భరోసా కేంద్రాలు, 192 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌డీ కేంద్రాలను రూ.231 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం. వీటిలో 123 భవనాల నిర్మాణం పూర్తయింది.

విద్యాశాఖ శకటానికి ప్రథమ బహుమతి







ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన శకటాలు

దిశ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, వైద్యఆరోగ్యం, గృహనిర్మాణం, గిరిజన సంక్షేమం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అగ్నిమాపక విపత్తుల నిర్వహణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీ రాజ్, ఐటీడీఏలు, మత్స్య, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖలు తమశాఖల పరిధిలో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలను ప్రదర్శించాయి. వీటిలో జిల్లా విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, గ్రామీణాభివృద్ధి సంస్థ శకటానికి ద్వితీయ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు మూడో బహుమతి దక్కించుకున్నాయి.

జిల్లాలో 182 మొబైల్ టవర్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించగా, 19 టవర్ల పనులు పూర్తయి సిగ్నల్స్‌ను అందిస్తున్నాయి.

- జిల్లాలో 269 రోడ్ల పనులు పూర్తయ్యాయి. రైల్వేలైన్ మూడోలైన్ పనులు శరవేగంగా సాగుతుండడంతో పాటు పార్వతీపురం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయడం సంతోషదాయకం.

ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈ నిధులతో 8 రోడ్లను రూ.74 కోట్లతోను, పీఎంజీఎస్‌వై కింద 11 రోడ్లను రూ.48 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్నాం. అటవీ ప్రాంతంలో 52 రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతుల సాధనలో అధికారుల కృషి ప్రశంసనీయం.

- జిల్లాలోని ఉపాధిహామీ వేతనదారులకు 87 లక్షల పనిదినాలు కల్పించి రూ.224 కోట్లను వేతనాలుగా చెల్లించాం. పనుల ప్రగతిలో జిల్లా ముందంజలో నిలిచింది.
- జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష కార్యక్రమం (రీ సర్వే)కింద మొదటి విడతలో 102 గ్రామాల్లో 40,868 ఎకరాల్లో సర్వే పనులు పూర్తి చేశాం. రెండవ విడతలో 213 గ్రామాల్లో రీ సర్వే చేసి భూహక్కు పత్రాలు అందజేస్తున్నాం.
- యువతకు ఉపాధికల్పనే లక్ష్యంగా జిల్లాలో 4 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు 13 జాబ్ మేళాలు నిర్వహించి 2,164 మందికి ఉద్యోగాలు కల్పించారు.

గిరిజనుల చెంతకు వైద్యం

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో జిల్లాలో 700 గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించాయి. 2.35 లక్షల మందికి వైద్య సేవలు అందజేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద 2023–2024 సంవత్సరంలో 3,620 శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం రూ.7.43 కోట్లు ఖర్చు చేసింది. జిల్లాకు రూ.6 వందల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేసింది. పార్వతీపురం, సీతంపేటలలో రూ.98.52 కోట్ల ఖర్చుతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తోంది. భద్రగిరి, సాలూరు, కురుపాం, సీతంపేటలలో రూ.48 కోట్ల వ్యయంతో ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్, ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి. జిల్లా ఆస్పత్రిలో రూ.21.15 కోట్లతో 150 పడకల పెంపు పనులు, ఆధునికీకరణ పనులు రూ.1.81 కోట్లతో చేపట్టాం. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.18 కోట్లతో ఆధునిక సొబగులు అద్దుతున్నాం. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను రూ.35 కోట్లతో నిర్మిస్తున్నాం. టేక్ హోమ్ రేషన్‌లో భాగంగా జిల్లాలో 23,812 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నాం.

● వ్యవ'సాయం'

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. జిల్లాలోని రైతులకు 126 క్వింటాళ్ల చిరుధాన్యాల విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకున్నాం. సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు జిల్లాలో 127 కస్టమ్ హైర్ కేంద్రాలను ఏర్పాటుచేశాం. 4 సమీకృత వ్యవసాయ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాం. రైతు భరోసా పథకం కింద 2022–2023 సంవత్సరంలో 1,39,505 రైతు కుటుంబాలకు రూ.188 కోట్ల పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందజేసింది. జిల్లాలో కొత్తగా 1076 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుతో పాటు వ్యవసాయానికి 9 గంటల పాటు త్రీఫేస్ విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేస్తున్నాం.

● పేదలందరికీ ఇళ్లు

పేదలందరికీ పక్కా ఇంటి భాగ్యం కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. జిల్లాలో 27,142 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేశాం. ఇప్పటి వరకు 11,705 గృహాల నిర్మాణం పూర్తయింది. ఏపీ టిడ్కో ద్వారా జిల్లాలో రూ.137 కోట్ల ఖర్చుతో 2,016 గృహాలను పార్వతీపురం, సాలూరు పట్టణాల్లో నిర్మిస్తున్నాం.

● నవరత్న వికాసం

వైఎస్సార్ ఆసరా పథకం కింద జిల్లాలోని 16,446 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,88,069 మంది సభ్యులకు రూ.94.18 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 20,223 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,34,256 మంది సభ్యులకు రూ.23.18 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగింది. అలాగే, వైఎస్సార్ చేయూత కింద 70,290 మంది సభ్యులకు రూ.141 కోట్లు, జగనన్న తోడు పథకం కింద ఇప్పటివరకు 40,101 మందికి రూ.40 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద 2022–2023 విద్యా సంవత్సరం మొదటి త్రైమాసికంలో 20,306 మంది విద్యార్థులకు రూ.23.42 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద 17,172 మందికి రూ.15.84 కోట్లను తల్లుల ఖాతాల్లో జమచేశాం. జగనన్న చేదోడు పథకం కింద 2022–2023 సంవత్సరంలో 8,193 మంది లబ్ధిదారులకు రూ.8.19 కోట్లు, వైఎస్సార్ కాపు నేస్తం కింద 1429 మంది లబ్ధిదారులకు రూ.2.14 కోట్లు, ఈబీసీ నేస్తం కింద 1370 మంది లబ్ధిదారులకు రూ.2.05 కోట్లు, వైఎస్సార్ వాహన మిత్ర కింద 4,371 మందికి రూ.4.37 కోట్లను డీబీటీ విధానంలో లబ్ధిదారుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమచేశారు. వైఎస్సార్ పింఛన్ కానుక కింద 1,39,368 మందికి ప్రతినెల 1వ తేదీనే రూ.38 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు హోంశాఖ మంత్రి వనిత వివరించారు. వైఎస్సార్ కళ్యాణమస్తు కింద 697 జంటలకు రూ.4.95 కోట్ల లబ్ధికల్పించామన్నారు.

● ఆకట్టుకున్న స్టాల్స్

ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు 12 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ, ఏపీఎంఐపీ, హార్టికల్చర్, అగ్రికల్చర్, హౌసింగ్, దిశ, ఐసీడీఎస్, గిరిజన శాఖ, సోషల్ వెల్ఫేర్ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాన కల్పించాయి.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్య్ర దినోత్సవంలో వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. దేశభక్తి గీతాలకు చక్కని నృత్యప్రదర్శనలు చేశారు. జట్టు ఆశ్రమ విద్యార్థుల గణేశాగీతం, సొంబరు మాస్టారు బృందం గిరిజన సంప్రదాయ నృత్యాలు, జోగింపేట కేజీబీవీ బాలికల పాడుదమా స్వేచ్ఛాగీతం, గరుగుబిల్లి కేజీబీవీ బాలికలు ఓ సైనికా గీతానికి నృత్యప్రదర్శనలిచ్చారు. విధుల్లో ప్రతిభ చూపే జిల్లా అధికారులు, సిబ్బందికి హోంశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను బహూకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, పాముల పుష్ప శ్రీవాణి, విశ్వాసరాయి కళావతి, ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, కలెక్టర్ నిశాంత్‌కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్, పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీఓ హేమలత, జిల్లా అధికారులు, విద్యార్థులు, ఎన్‌సీసీ కెడెట్లు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

అవార్డుల ఆనందం

వీరఘట్టం/సీతంపేట/జియ్యమ్మవలస: ఉత్తమ ఫలితాలు, విద్యాబోధనతో పార్వతీపురం మన్యం జిల్లాలోని నాలుగు పాఠశాలలు రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన విషయం తెలిసిందే. విజయవాడలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్యదినోత్సవంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఎంఈఓలు, ఎస్‌ఓలు అవార్డులను అందుకున్నారు.



ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంటున్న రేగులపాడు కేజీబీవీ ఎస్‌ఓ రోహిణి



జియ్యమ్మవలస ఉన్నత పాఠశాలకు లభించిన అవార్డును అందుకుంటున్న జియ్యమ్మవలస ఎంఈఓ-2 ఎం.శ్రీనివాసరావు



సీతంపేట ఉన్నత పాఠశాల తరఫున అవార్డును అందుకుంటున్న ఎంఈఓ-1 శ్రీనివాసరావు



సీఎం చేతులమీదుగా అవార్డు తీసుకుంటున్న భద్రగిరి ఏపీ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం

క్లుప్తంగా

రైలు ఢీకొని వ్యక్తి మృతి


పైడిరాజు(ఫైల్)

చీపురుపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆముదాలవలస జీఆర్‌పీ ఎస్సై సీహెచ్.శ్రీనివాసరావు ఈ ఘటనపై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని విజయాకాలనీకి చెందిన అలజంగి పైడిరాజు(34) సోమవారం రాత్రి గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో అత్తవారింటికి వెళ్లాడు. అక్కడి నుంచి మంగళవారం ఉదయం బయల్దేరి చీపురుపల్లి రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. రైల్వేస్టేషన్‌లో ఒకటవ ప్లాట్‌ఫారం నుంచి రెండో ప్లాట్‌ఫారానికి పట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా బెంగుళూరు నుంచి హౌరా వెళ్తున్న దురంతో సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పట్టణంలోని పోస్టల్ కార్యాలయం పక్కన సెలూన్ సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుటుంబాన్ని పోషించాల్సిన యజమాని రైలు ప్రమాదంలో మరణించడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీపురుపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై తెలిపారు.

కొత్తవలసలో గుర్తు తెలియని వ్యక్తి..


రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

కొత్తవలస: కొత్తవలస నుంచి పెందుర్తి రైల్వే లైన్‌లో కొత్తవలస రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం ఉదయం రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందాడు. మృతుడి శరీరంపై ఫుల్‌ప్యాంట్, టీషర్టు ఉన్నట్లు రైల్వే ఎస్సై నాయక్ తెలిపారు. మరే ఇతర వివరాలు తెలియరాలేదన్నారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సమతానంద స్వామి అస్తమయం


సమతానంద స్వామీజీ (ఫైల్)

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధి థామస్‌పేటలో గల దుర్గా పీఠం పీఠాధిపతి సమతానంద స్వామీజీ సోమవారం రాత్రి అస్తమించారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో అసువులు బాశారు. తన ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఉత్తరాంధ్రలో ఆయన మంచి పేరుప్రఖ్యాతులు పొందారు. స్వామీజీ భౌతికకాయాన్ని భక్తుల సందర్శనార్థం పీఠంలోనే ఉంచారు. బుధవారం ఉదయం దుర్గా పీఠం ఆవరణలో స్వామికి అంత్యక్రియలు జరిపించనున్నట్లు ఆయన ప్రధాన శిష్యుడు శ్రవణ చైతన్య స్వామి తెలిపారు.

కాలువలో మృతదేహం లభ్యం


పిట్ట విజయ మృతదేహం

జియ్యమ్మవలస: పార్వతీపురంలోని జనశక్తి కాలనీకి చెందిన పిట్ట విజయ (65) మృతదేహం జియ్యమ్మవలస మండలంలోని తురకనాయుడువలస ఊరు శివారులో ఉన్న తోటపల్లి ఎడమ కాలువలో మంగళవారం లభ్యమైనట్లు ఎస్సై అనీష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పిట్ట విజయ తోటపల్లి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడగా మృతదేహం కొట్టుకు వచ్చి తురకనాయుడువలస సమీపంలో లభ్యమైంది. మృతురాలి భర్త అప్పలస్వామి (68) రిటైర్డ్ బ్యాంకు మేనేజర్. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనీష్ తెలిపారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,380-00
బంగారం(22సి. 10గ్రా.)	55,350-00
వెండి (కిలో)	80,000-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹128	₹226	₹ 236


డాక్టర్ బి.వాగ్దేవి, సూపరింటెండెంట్, జిల్లా ఆస్పత్రి


ఎం.డి గయాజుద్దీన్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి


కె. విజయగౌర్మి, ఐసీడీఎస్ పీడీ


ఎన్. ప్రేమ్‌కుమార్, డీఈఓ


ఎంవీఆర్ కృష్ణాజీ, పంచాయతీరాజ్ ఎస్ఈ


పి.కిరణ్‌కుమార్, పీడీ, డీఆర్‌డీఏ


కె. హేమలత, ఆర్డీఓ, పార్వతీపురం


సి. విష్ణుచరణ్, ఐటీడీఏ పీఓ. పార్వతీపురం


నూరల్ కమర్, సబ్ కలెక్టర్. పాలకొండ


ఎం. దేవుళ్లనాయక్, డీఎం, సివిల్ సప్‌లైస్


కె. రామచంద్రరావు, పీడీ డ్వామా


యు. ప్రసన్నకుమార్, డీఈ, ఏపీఎంఎస్ఐ డీసీ


కె. రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయశాఖాధికారి


బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి


యు. సాయికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి


జె. రామప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్, పార్వతీపురం


జీవీ కృష్ణారావు, డీఎస్పీ, పాలకొండ


పీవీవీ ఎస్ఎన్ కృష్ణారావు, సీఐ, పార్వతీపురంటౌన్


జీసీహెచ్ స్వామినాయుడు, సీఐ, పార్వతీపురం రూరల్


సీహెచ్ ప్రసాద్, సీఐ, చినమేరంగి


ఐ. శ్రీనివాసరావు, డీపీఆర్ఓ


ఆనంద్, మున్సిపల్ ఏఈ


డాక్టర్ ధవళ భాస్కరరావు, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్


డాక్టర్ నగేష్ రెడ్డి, జిల్లా కంటివెలుగు అధికారి


ఎస్. మన్మథరావు, 108, జిల్లా మేనేజర్


వెంకటరత్నం, ఎలక్ట్రికల్ డీఈఈ


డాక్టర్ యాళ్ల వివేక్, కంటి వైద్యాధికారి


డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, ప్రకృతి వ్యవసాయ విభాగం


సీహెచ్ శ్రీనివాసరావు, ఏఈ, ఐఅండ్‌పీఆర్

సేవలు భళా..!

- ఉత్తమ అధికారులకు ప్రశంసలు


డీఎస్పీ బి.నాగేశ్వర రావు

పార్వతీపురంటౌన్: దేశ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు కనబరిచిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం ఏటా ప్రశంసలు అందజేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి హోం, విపత్తుల నిర్వహణ శాఖమంత్రి తానేటి వనిత, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారి వివరాలిలా ఉన్నాయి.

కలెక్టరేట్‌లో..

కె. శ్రీనివాసరావు, కె.ఆదిత్య, ఎస్. ప్రదీప్ చంద్ర, వై. సునీత, పి. సౌజన్య, ఎన్. మైత్రి, ఎ. అనంతమూర్తి, జి. నవీన్, ఎ. మధు, ఎ. షణ్ముఖరావు

రెవెన్యూ విభాగంలో..

ఆర్. రమేష్ కుమార్, కె. రామచంద్రారెడ్డి, బి.శివజగన్‌మోహన్, కె. శ్రీదివ్య, ఎస్. రాంబాబు, కె. రమేష్, ఆర్. ఉమాదేవి, ఎస్. మారుతీరావు, జి. రాజేంద్రప్రసాద్, వి. చిన్నారావు, ఎం. రమేష్, జె.తిరుపతిరావు, బి. సత్యం, ఆర్. గుణప్రసాద్, సీహెచ్ రాధాకృష్ణ, ఎస్‌వీ రమణ, జి. చంద్రశేఖర్, కె. రత్నకుమారి, పి. రమేష్‌నాయుడు. పి. చిట్టమ్మ, ఎన్. సునీత, ఎం. కృష్ణ, సీహెచ్ ఆదిలక్ష్మి, డి. సుష్మా పట్నాయిక్, పి. ఎర్రయ్య, టి. శ్రీదివ్య, ఆర్.ప్రవీణ్, బి. సుకన్య, డి. దామోదర్, బి. మౌనిక, కె. రాఘవరావు, వి.టి. పద్మప్రియ, పి. ప్రశాంత్, ఆర్. తిరుపతిరావు, జి. సతీష్, జి. బాలబాబు, జి.నాగమణి, 'పోలీసు డిపార్ట్‌మెంట్: బి.శివప్రసాద్, టి. త్రినాథరావు, పి. సురేష్‌కుమార్, కె. కృష్ణ, కె .సోములు, పి. అనీష్, బి. సుదర్శనరావు, ఎస్. దిలీప్‌కుమార్, జె. శ్రీనివాసరావు ఎన్ . కొండలరావు, యు. రఘు, జి. కిశోర్, విజి ప్రాణిగ్రహి, కె. నీలకంఠం, ఎం. అప్పన్న, ఎస్. పురుషోత్తమనాయుడు, డి. నర్సింగరావు, కె. జగదీశ్వరరావు, కె. రమేష్, సీహెచ్ రామారావు, ఎ. నారాయణ, కె. సూర్యనారాయణ, ఎస్. శాంతారాం, కె. భాస్కరరావు, ఎం. అప్పలనాయుడు, ఎస్. తేజశ్వరూప్, ఎస్. సత్యన్నారాయణ, జి. నాగభూషణరావు, పి. శ్రీను, సీహెచ్ జగన్నాథం, బి.ఈశ్వరరావు, జె. రాజశేఖర్, ఎం. రమేష్, డీకే శంకరరావు, జి. గుణశేఖర్, టి. శేషగిరి, పి. కోటేశ్వరరావు, కె. సంతోష్‌కుమార్, సీహెచ్ హర్షవర్ధన్, ఎ. వేణుగోపాలరావు, కె. నారాయణరావు

లా ఆఫీసర్: మావూరి శంకరావు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్: పి. లక్ష్మీనారాయణ, సీహెచ్ శేషగిరిరావు

అగ్నిమాపక శాఖ: డి. శ్రీరాములు, ఎల్. మోమన్‌కుమార్, జి. శ్రీధర్

జైళ్లశాఖ: ఎ. అప్పలనాయుడు, కె.శంకరరావు

అటవీశాఖ: కె.తవిటినాయుడు, రెడ్డి హరికృష్ణ, బురిడి అరుణకుమారి, దేవాప్రసాద్ రెల్లి, టి. పృథ్వీరామరాజు

డీఆర్ డీఏ: ఎం. దేవయ్య, పి. అప్పలనాయుడు, వై. ఆనందరావు

సివిల్ సప్‌లైస్: కట్టా అరుణ్‌కుమార్, చింతపూడి రమేష్‌బాబు, మంతిని రవికుమార్, ఎస్. రమేష్ బాబు. ఆర్. నరేష్ బాబు, సీహెచ్ హరిప్రసాద్

స్టాటస్టిక్స్: ఎస్.తవుడు, యు.ఉమామహేశ్వరరావు, ఆర్. సుజన కుమార్

లేబర్ డిపార్ట్‌మెంట్: ఆర్. సంతోష్‌కుమార్, జి. సంతోష్‌కుమార్

కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్: కె.భూషణరావు, ఆర్.రమణమూర్తి

నీటి పారుదలశాఖ: ఆమిటి ప్రసాద్, ద్వారపురెడ్డి సురేష్

మైక్రో ఇరిగేషన్: జి. సతీష్‌కుమార్, బి.శాంతిస్వరూప్

గ్రౌండ్‌వాటర్: కె. చినబాబు, వి.తిరుపతినాయుడు

ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ సొసైటీ: జె. సురేష్‌కుమార్ రాజు, ఎల్. సాంబమూర్తి

ఫిషరిష్: బి.గోపీకృష్ణ, బి.అప్పన్న, వై. వెంగళనాయుడు

స్కిల్ డెవలప్‌మెంట్: ఎం. కంచబాబు, ఎం. త్రినాథ, ఎల్. భానుప్రసాద్

ఆర్‌డబ్ల్యూఎస్: ఆర్.బసవరాజు

పబ్లిక్ హెల్త్: అనంద్‌కుమార్, ఎస్.భువనేశ్వరి

జిల్లా ప్రజా పరిషత్: ఎస్. సాల్మన్ రాజు, ఎ. అర్జునరావు, బీఆర్‌వీకె నాయుడు, ఎన్. హరికృష్ణ, బి. అర్జునరావు, పీవీ మాధవరావు

పంచాయతీరాజ్: బి. సుందరరావు, కేవీ అప్పలనాయుడు, జి. జగదీష్, బీవీఎస్‌వీ ప్రసాద్, కె. చంద్రశేఖర్, ఎ. ఆదిలక్ష్మి, కుప్పిలి మిన్నారావు, కె. సంజీవరావు, వి. సత్యంనాయుడు, డీకే కల్యాణ దుర్గ, టి. వాసవి, ఎ. దిలీప్

పీఆర్‌ఐ సబ్ డివిజన్: డి. చిన్నంనాయుడు, పి. శ్రీనివాస్, పి. ఫణీష్‌బాబు, డి. ధనలక్ష్మి, బి. సురేష్‌కుమార్,

సెరీ కల్చర్: జి. గోపి

మెప్మా: కె. చిట్టమ్మ, టి. దుర్గాప్రసాద్

సాలూరు మున్సిపాల్టీ: ఎల్. సూరినాయుడు, ఎంవీ రమణ,

పార్వతీపురం మున్సిపాల్టీ: పి.కనకరాజు, జి. ఆనంద్, సీహెచ్ మురళి, పి. నారాయణరావు

పాలకొండ మున్సిపాల్టీ: టి.జయరాం, యు.దేవీప్రసాద్. పి. రవి, కె. అపరాముడు

ఇంటర్మీడియట్ విద్యాశాఖ: సీహెచ్ సీతంనాయుడు, బి.సునీత

విద్యాశాఖ: కె. రంగాచారి, ఎం. భాస్కరరావు, బి.శ్రీనివాసరావు, బి. అప్పలనాయుడు,

బీసీ వెల్ఫేర్: బి.సాంబయ్య, బి.చిన్నారావు, ఎన్. శ్రీనివాసరావు

సోషల్ వెల్ఫేర్: కుప్పిలి దుర్గాప్రసాద్, ఎల్.లక్ష్మీప్రసన్నకుమార్, ఎం. నాగరాజు, బి. శ్రీకాంత్

జిల్లా క్రీడల శాఖ: కె. గోవిందరావు, పి. లక్ష్మణరావు

అగ్రిమార్కెటింగ్: బి. భారతి

సర్వే డిపార్ట్‌మెంట్: బి. మధుసూదనరావు, ఎం.బిందు, డి.హేమంత్ వర్మ, కె. సూర్యారావు, పి.లింగమూర్తి, ఆర్. సాయికృష్ణ, పి.నవీన్, వి.సుష్మ, జి. వెంకటేష్, ఎన్‌పీజే ప్రేమ్‌కుమార్, పి.వెంకట్రావు, సీహెచ్ సుజాత, వి. షణ్ముఖరావు, టి. హరినాథ్, ఎస్. రమణమూర్తి

వ్యవసాయశాఖ: ఎ. నిర్మలాజ్యోతి, వై. వాహిని, పి.అనురాధ, పి.శంకరరావు, వై. మోహనరావు, కె.వంశీ, ఎం.దివ్య, జి. రవీంద్ర, ఎన్. జోత్స్న, ఎ. లాలిబాబు, ఎస్. ప్రశాంతి, పి. షణ్ముఖరాజు

ఉద్యానశాఖ: సీహెచ్ గిరిజా కుమారి, జి. సతీష్‌కుమార్, జి. సౌజన్య

పశుసంవర్ధకశాఖ: బి. గణపతిరావు, ఎం. సత్యనారాయణ, ఎం. శ్రీరాములు నాయుడు, శామంతుల కుమార్, పి. రోజారాణి

డ్వామా: జి. శ్రీహరిరావు, వి. బాలకృష్ణ, ఎం. ఈశ్వరమ్మ, ఎస్. సురేష్‌కుమార్, ఎం.శివకృష్ణ, పి. దీప్తి, ఎస్ఆర్‌టీపీ శైలజాకుమారి, జె. సుజాత, జి. మధుసూదనరావు, టి. తేజారావు, పి. అప్పలరాజు, కె. శ్రీదివ్య, టి. జోగమ్మ, పి. ఆదినారాయణ, ఎ.చంద్రరావు

ఏపీఎంఎస్ఐడీసీ: డి. నాగేంద్రరెడ్డి, టి. రాంప్రసాద్

వైద్య ఆరోగ్యశాఖ: డి.వినోద్, ఎస్.సుజాత, పి.అభిలాష్, ఉమామహేశ్వరి, జగన్నాథరావు, ఈశ్వరరావు, టి.సంతోష్, బి.లలిత, టి.దిలీప్. ఎస్.ఆదిలక్ష్మి, పద్మజ నాయుడు, పి.సుధీర్, రజని, జి. కమల, ఆర్.ప్రసాద్, వి.ఆశాజ్యోతి, కిరణ్, వై.లక్ష్మీనారాయణ, జె. నగేష్‌రెడ్డి, టి. కృష్ణారావు, జి.రామచంద్ర, డి. రామచంద్ర, జె. శ్రీనివాస్, ఎం.త్రినాథ, జి. శారద, వి.కామేశ్వరి, ఆర్.శాంతి ప్రియ, వి.శ్రీనివాస్, ఎం.శోభారాణి, బి.రమ్య, కె. సుభాష్, కె. పార్వతి, ఆర్. మంగమ్మ, ఎం.సీత, జి. వెంకటలక్ష్మి, సీహెచ్ రాధ, వై.వెంకటరమణ, ఎం. మధుకర్, పి.సుబ్రహ్మణ్యం, ఎస్.సంతోషమాత, బి.ఆదినారాయణ, డి. ప్రసాద్, ఎ. కుమారి

అత్యవసర సర్వీసులు: తెంటు రాంబాబు, జి.తిరుపతిరావు, మండక ప్రియాంక, ఆవాల శ్రీనివాసరావు, విశ్వనాథం మిన్నారావు, ఎం.రమేష్‌బాబు, ఎస్. మోహన్‌రావు, పీవీ దుర్గాప్రసాద్, సీహెచ్ సాయిరాం, పి. సూర్యనారాయణ, పీఎస్ కూర్మరాజు, మీసాల సంతోష్, బి.రాజశేఖర్, కె. సంతోష్‌కుమార్, పెండ శ్రీధర్

ఆరోగ్యశ్రీ: ఉమాశంకర్, సింహాచలం, పతివాడ వెంకటరమణ

ఐసీడీఎస్: టి.రేణుక, జి. జ్యోతి లక్ష్మి, టి. స్వర్ణలత, ఎ. రామారావు, ఎస్. ప్రవీణ్‌కుమార్, వీవీ రమణమ్మ, బి. సత్యవతి

ఈపీడీసీఎల్: జి.నీలమ్మ, కె.వెంకటరత్నం

ఐటీడీఏ పార్వతీపురం: ఎ.దుర్గాప్రసాదరావు, ఎస్ఎల్. దేవదానం, పి. ప్రకాశరావు, ఎన్.సందీప్

ట్రెజరీ: కె. శ్రీనివాసరావు, పి. గణేష్‌బాబు, డి. గ్లోరి, ఎ. రవి

కమర్షియల్ టాక్స్: జి. శారద, జి. నారాయణరావు, శంకరరావు

బ్యాంకింగ్: తాటిపూడి కృష్ణసాగర్, అన్నెపు గౌరీప్రసాదరావు, సీహెచ్ రవికుమార్, పిల్లా రామకృష్ణ, దినేష్‌కుమార్ గుప్తా

ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్: జి. సీతారాం, జె.పుణ్యవతి, ఎస్.రమేష్‌కుమార్, బి.కాశీరామ్‌నాయక్

ఏపీఎస్ఆర్టీసీ: బి.నాగేశ్వరరావు, కె. అప్పలనాయుడు, పి. వాసుదొర, బి. జోగారావు, ఎంబీరావు, జేఏరాజు, ఎస్‌టీ రావు, కేపీరావు, సీహెచ్ వాసు, ఏఎస్‌రావు, పీఎస్ రావు

ఆర్అండ్‌బీ: ఎస్. వేణుగోపాలరావు, ఎ.అప్పాజీ, ఎం.నర్సింహ, ఎ.సుశీల

ఇంటెలిజెన్స్: జి. భాస్కరరావు, కె. సత్యనారాయణ, సీహెచ్ ఈశ్వరరావు

మామాఅల్లుళ్ల దుర్మరణం


సంఘటన స్థలంలో మృతి చెందిన వీరఘట్టం వాసి కిక్కర గౌరి

- రాజమండ్రి సమీపంలో బైక్‌ను లారీ ఢీకొనడంతో ప్రమాదం


కిక్కర గౌరి (ఫైల్)


బోను సన్యాసి (ఫైల్)

వీరఘట్టం/బాడంగి: పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలోని గొల్లవీధికి చెందిన కిక్కర గౌరి(36), విజయనగరం జిల్లా బాడంగి మండలం పాల్తేరుకు చెందిన బోను సన్యాసి(50)లు రాజమండ్రి సమీపంలోని బొమ్మూరు పోలీసుస్టేషన్ పరిధిలోని దివాన్‌చెరువు హైవే పై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.ఈ విషయాన్ని రాజమండ్రి దివాన్‌చెరువు హైవే పెట్రోలింగ్ సిబ్బంది వీరఘట్టం, బాడంగి పోలీసులకు తెలియజేశారు. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులు వారి కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వీరఘట్టం, పాల్తేరు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదం వివరాలిలా ఉన్నాయి.

వీరఘట్టానికి చెందిన కిక్కర గౌరి, పిల్లనిచ్చిన మామ బోను సన్యాసితో కలిసి కుటుంబసమేతంగా నెల్లూరులో నివాసం ఉంటూ రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అల్లుడు గౌరి ఇటీవల వీరఘట్టంలో 20 సెంట్ల భూమి కొనుగోలు చేశాడు. ఆ పొలంలో వరి పంట వేసేందుకు మామ సన్యాసితో కలిసి వారం రోజుల కిందట బైక్‌పై వచ్చాడు. మామ సన్యాసిని పాల్తేరులో దింపేసి అల్లుడు గౌరి వీరఘట్టం వచ్చాడు. సొంత గ్రామంలో పొలం పనులు పూర్తి చేసుకుని సోమవారం సాయంత్రం వీరఘట్టం నుంచి బైక్‌పై పాల్తేరు వెళ్లాడు. అక్కడి నుంచి మంగళవారం తెలవారుజామున మామాఅల్లుళ్లు బైక్‌పై నెల్లూరు బయల్దేరారు. రాజమండ్రి సమీపంలో దివాన్‌చెరువు వద్ద హైవేపై వీరి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అల్లుడు గౌరి అక్కడికక్కడే మృతిచెందగా, మామ సన్యాసి రాజానగరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

రెండు గ్రామాల్లో విషాదం

మృతుడు గౌరికి భార్య గీత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.రెండు నెలల క్రితం పెద్ద కుమార్తె అంజలి ప్రథమ రజస్వల ఫంక్షన్‌ను వీరఘట్టంలో ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మరో వ్యక్తి సన్యాసికి భార్య సత్తెమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియడంతో వీరఘట్టం,పాల్తేరు గ్రామాల నుంచి వారి బంధువులు రాజమండ్రికి బయలుదేరారు.

విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు


గిరిజన యూనివర్సిటీలో జెండాకు అభివాదం చేస్తున్న యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీవీకట్టిమణి


జేఎన్‌టీయూలో జెండా ఎగురవేస్తున్న యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య

విజయనగరం అర్బన్: భారత 77వ స్వాతంత్య్ర దినోత్సవం పట్టణంలోని వివిధ విద్యాలయాల్లో మంగళవారం ఘనంగా జరిగింది. తొలుత జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొని తరువాత దేశభక్తి గీతాలాపన, నృత్యరూపకాలను ప్రదర్శించి విద్యార్థులు దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయా సంస్థలు ప్రోత్సాహక బహుమతులను అందించాయి.

జేఎన్‌టీయూ జీవీలో..

పట్టణంలోని జేఎన్‌టీయూ గురజాడ విజయనగరంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్య్రమన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, యువత దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, డైరెక్టర్లు ప్రొఫెసర్లు కె.బాబులు, డి.రాజ్యలక్ష్మి, ఆర్.జేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ్, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రియ గిరిజన యూనివర్సిటీలో..

నగర శివారున ఉన్న కేంద్రియ గిరిజన ప్రాంగణంలో వీసీ ప్రొఫెసర్ టీవీకట్టిమణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసమగ్రత కాపాడే విషయంలో ప్రతి విద్యార్థికీ కీలక బాధ్యత ఉందని, స్వాతంత్య్రం కోసం త్యాగాలు చేసిన దేశనాయకులను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీన్స్ ఆఫ్ స్కూల్స్ ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు, ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

పట్టణంలోని సంస్కృత కళాశాల ప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శుభ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పేర్లవారి వీధిలో గల మూగ, చెవిటి ఉన్నత పాఠశాలలో సంస్థ సంయుక్త కార్యదర్శి కేఆర్‌డీప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.